తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
28 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :

# స్వీయ గణనలో ప్రజలు అధికంగా పాల్గోన్నాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- మే 11 నుంచి జూన్ 9 వరకు హౌస్ లిస్టింగ్,33 ప్రశ్నలతో గృహ వివరాల సేకరణ
- ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఆన్ లైన్ ద్వారా స్వీయ గణనకు అవకాశం
- విద్యా నాణ్యత పెంపులో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో అగ్రగామి
- సెన్సస్-2027, యాసంగి ధాన్యం కొనుగోలు, విద్యా రంగ సంస్కరణలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,ఏప్రిల్ 27(జనంసాక్షి) :**
స్వీయ గణనలో ప్రజలు అధికంగా పాల్గోనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు.సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మీడియా సమావేశం నిర్వహించి సెన్సస్-2027, యాసంగి ధాన్యం కొనుగోలు, విద్యా రంగ సంస్కరణలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 1881 సంవత్సరం నుండి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి ె స న న ్ స ్ నిర్వహించబడుతోందని, కోవిడ్ కారణంగా ఆ ల న్య మై న వ్ప టి కి ఇప్పుడు 16వ జన గణన చేపడుతున్నామని తెలిపారు. సర్వేలకు భిన్నంగా సెన్సస్ చ ట్ట బ ద్ధ ం గా నిర్వహించబడే ప్రక్రియ అని, ఇందులో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను ఇవ్వాలని, ఎవరూ సమాచారం దాచకూడదని స్పష్టం చేశారు.జనగణన రెండు దశల్లో నిర్వహిస్తారని పేర్కొన్నారు. మే 11 నుండి జూన్ 9 వరకు మొదటి దశగా హౌస్ లిస్టింగ్ చేపట్టి ఇళ్లకు సంబంధించిన 33 ప్రశ్నలపై వివరాలు సేకరిస్తామని



చెప్పారు. ఇందులో నీటి కనెక్షన్, మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్, ఫోన్, ఇంటర్నెట్, తరచుగా వినియోగించే ఆహార ధాన్యాలు వంటి అంశాలు నమోదు చేస్తారని మొత్తం 33 ప్రశ్నల ద్వారా గృహ వివరాలు సేకరించి డిజిటల్గా భద్రపరుస్తామని పేర్కొన్నారు.రెండో దశగా 2027 ఫిబ్రవరి-మార్చి నెలల్లో జనాభా గణన నిర్వహిస్తామని తెలిపారు. జనగణన మొత్తం డిజిటల్ విధానంలో నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు.జిల్లాలో మొత్తం 1548 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించగా, ప్రతి బ్లాక్లో సుమారు 300 ఇళ్లు, సుమారు 800 మంది జనాభా ఉంటుందని తెలిపారు.ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన (సెల్ఫ్ న్యూమరేషన్ కు అవకాశం కల్పించామని తెలిపారు. ఎస్ఇ. సెన్సస్ .గౌ ఇన్ వెబ్సైట్లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేస్తే సరిపోతుందని చెప్పారు.నమోదు అనంతరం రిజిస్టర్డ్ మొబైల్ నంబర్కు 11 అంకెల ప్రత్యేక నంబర్ వస్తుందని, ఆ నంబర్ను ఎన్యుమరేటర్కు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. ఏవైనా పొరపాట్లు ఉంటే ఎన్యుమరేటర్ ద్వారా మాత్రమే సరిచేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. 11 అంకెల నంబర్ ఇచ్చే సమయంలోనే తప్పులు సరిచేయాలని సూచించారు.మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ప్రతి ఎన్యుమరేటర్కు ఇ= కోడ్ ఉన్న ఐడీ కార్డు ఉంటుందని చెప్పారు. స్వీయ గణన ప్రక్రియను ప్రజలకు స్పష్టంగా వివరించామని తెలిపారు. డిజిటల్ విధానం వల్ల వేగంగా,ఖచ్చితంగా గణన పూర్తవుతుందని, డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని చెప్పారు.ప్రజలు స్వచ్ఛందంగా స్వీయ గణనలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.యాసంగి 2025-26 సీజన్కు 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి,ఏప్రిల్ 27(జనంసాక్షి) :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన ఉప్పు కేతమ్మ 59/ఈ సర్వే నంబర్ గల ప్రభుత్వ భూమి గత 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని ప్రభుత్వ భూమిని తమ పేరు మీద పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ముత్తారం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన దిండు. స్వప్న ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం నల్ల పోచమ్మ వాడకి చెందిన రజియా బేగం డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కాంగ్రెస్ పార్టీ అండ

**- సన్న వడ్లకు బోనస్ చా**
**- చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**
**- ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్,ఏప్రిల్ 27(జనంసాక్షి) :**
రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోం దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లి, గొల్లపల్లి,సాంబయ్యపల్లి, దుబ్బపల్లి,అయిత్రాజ్ పల్లి, గర్రెపల్లి, బొంతకుంటపల్లి గ్రామాలలో సోమవారం సాయంత్రం సింగిల్ విండో ద్వారా ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎక్కడ లేని విధంగా పెద్దపల్లి నియోజకవర్గం లో రైతులెవరు నష్టపోవద్దని సంకల్పంతో ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోల్లు చేపడుతున్నట్టు తెలిపారు. సుల్తానాబాద్ మండలంలోని 16 కోట్ల పైచిలుకు బోనస్ రైతులకు వచ్చిందన్నారు. **మిగతా 9లో**

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల మెరుపు దాడులు. గుడుంబా సామాగ్రి సీజ్



సుల్తానాబాద్,ఏప్రిల్ 27(జనంసాక్షి) :
గుడుంబా ఇస్తావారాలపై ఎక్సైజ్ అధికారులు సోమవారం మెరుపు దాడులు నిర్వహించి, గుడుంబా సామాగ్రి తో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.పెద్దపల్లి డి పి ఈ ఓ మహిపాల్ రెడ్డి, సుల్తానాబాద్ ఎక్సైజ్ సిఐ గురునాథ్ రాథోడ్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం గర్రెపల్లి గ్రామం లోనీ గుడుంబా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించి 7 లీటర్ల నాటు సారా, 10 కిలోల బెల్లం,15 కిలోల పటిక స్వాధీనం చేసుకొని ,400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి తెలిపారు, కరీంనగర్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై వెంకటేశ్వర రావు, పెద్దపల్లి డి టి ఎఫ్ ఎస్సై పావని ల టీంలు ఈ దాడులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ, గర్రెపల్లి గ్రామంలో ఎవరైన గుడుంబా తయారు చేసిన,అమ్మిన, రవాణా చేసినా, చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ శ్రీకాంత్, నాగేందర్, సుమన్, సురేష్, నాగరాజు,నవీన్, అనిల్,సరోజన,దివ్య,సంగీత తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి వార్తకు విశేష స్పందన


కేంద్రాలు తెరిచారు కొనుగోలు మార్చారు
[illegible]
జనంసాక్షి
27 Apr 2026 - Page 6
https://epaper.janamsakshi.org/clip/482439

**గంభీరావుపేట ఏప్రిల్ 27(జనంసాక్షి);**
కేంద్రాలు తెరిచారు.. కొనుగోలు మరిచారు అన్న జనం సాక్షి వార్తకు విశేష స్పందన లభించింది, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంట పెట్టకపోవడంపై వచ్చిన వార్తకు.. సోమవారం రోజు ఉదయాన్నే.. ఎనిమిది గంటలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంట ప్రారంభించారు.

**ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు.. మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి..**



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోవడానికి జనం సాక్షిలో ప్రచురమైన వార్తకు వెంటనే స్పందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిశెట్టి విజయ తిరుపతి, స్పందించి ఐ కెవి సెంటర్ల అధికారులతో, మహిళ గ్రూప్ సభ్యులతో మాట్లాడి"ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని, వెంటనే కొనుగోలు ప్రారంభించాలని ఆదేశించారు, రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తామని తెలిపారు,

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## నగర మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జనంసాక్షి :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఇంటా ప్రచారం చేయాలని మహిళా సంఘాల సభ్యులను, మెప్మా ఆర్ పి లను రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. వార్డు సందర్శనలో భాగంగా సోమవారం 48 వ డివిజన్ చంద్రబాబు కాలనీ , కెసిఆర్ కాలనీ , సాయి నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పోరేటర్ రేణికుశీట్ల నిర్మల తిరుపతి తో కలిసి పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ , నగర పాలక సంస్థ పాలక వర్గశీ చేస్తున్న ప్రయత్నానికి సహకరించాలని కోరారు. కాలువల్లో,రోడ్లపై చెత్త వేయడశీ వలన పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు అనారోగ్యకర పరిస్థితులు నెలకొంటున్న విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని అన్నారు. చెత్త బహిరంగ ప్రదేశాలలో వేస్తే రూ 500/- జరిమానా విధిస్తామని అదే పునరావృతమైతే సదరు ఇంటికి మున్సిపల్ సేవలు నిలిపివేస్తామని హెచ్చరించారు. ఖాళీ స్థలాలను కూడా యజమానులు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఖాళీ స్థలాల్లో పొదలు పెరిగినా , నీళ్ళు నిలిచినా చట్ట రీత్యా సదరు స్థలాల యాజమనులపై చర్య తీసుకుంటామని అన్నారు . ఈ సంధర్భంగా ఒక చోట దారి మూసుకుపోయే విధంగా అడ్డంగా పెరిగిన పిచ్చి చెట్లు , పొదలు జె సి బి తో తొలగించి శుభ్రం చేశారు. మరో చోట స్థల ఆక్రమణలను కూడా తొలగించారు. ఇంటి బయటకు వచ్చి దారికి అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను కూడా నరికివేశారు. ఆపత్కాలం లో అంబులెన్స్ వచ్చే విధంగా రోడ్లు విశాలంగా ఉంచుకోవాలని స్థానికులకు మేయర్ అవగాహన కల్పించారు. కొమ్మలను తొలగించడం , నరికిన కొమ్మలను తరలించడానికి మేయర్ తాను స్వయంగా సహాయపడడం తో పాటు అధికారులను , ఇతర సిబ్బందిని కూడా భాగస్వాములను చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ దాసరి సాంబమూర్తి , టి పి ఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఎ ఇ రాశీజీ , వార్డ్ ఆఫీసర్ అజయ్ , వాటర్ సప్లయ్ ఇంచార్జ్ శశి , వర్క్ ఇన్స్పెక్టర్ గోపీ కృష్ణ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ ,సానిటరీ జవాన్ సంపత్ , మెప్మా ఆర్ పి లు , స్వచ్ఛ భారత్ మిషన్ ఎకో వారియర్స్ బృందం , తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలకు నిలయంగా ఖని రహదారులు

## అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతూ ప్రాణనష్టాలకు దారి తీస్తున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో రామగుండం పరిధిలో దాదాపు ప్రతి రోజూ ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో లోపాలు, సరైన భద్రతా చర్యలు లేకపోవడం వల్ల ప్రజలు నిమిషాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆదివారం రాత్రి ప్రగతినగర్‌లో జరిగిన ప్రమాదంలో ద్విచక్ర వాహనం ఆటోను ఢీకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులకు కాళ్లు, తలకు గాయాలు అయ్యాయి. సోమవారం బాధితులను పరామర్శించిన స్థానిక నాయకులు వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకురాలు సోమారపు లావణ్య మాట్లాడుతూ, ప్రగతినగర్ రహదారి ప్రమాదాలకు కేంద్రంగా మారిందని తెలిపారు. ముఖ్యంగా ఆర్ ఎఫ్ సి ఎల్ రోడ్, ప్రగతినగర్ రోడ్‌లపై స్పీడ్ నియంత్రణ లేకపోవడం, సరైన ట్రాఫిక్ సైన్ బోర్డులు లేకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని చెప్పారు. అలాగే మద్యం, గంజాయి మత్తులో వాహనాలు నడపడం వల్ల అమాయక ప్రజలు బలవుతున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో 10కు పైగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ పోలీసులను మోహరించడం వంటి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, భాస్కర్, రజిత, లక్ష్మి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ముస్తాబాద్ ఏప్రిల్ 27 (జనం సాక్షి )** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తెలంగాణ రాష్ట్ర సాధనకు కీలక మలుపుగా నిలిచిందని బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన ఉద్యమం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిందని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ రావు, పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు.ఈసందర్బంగామాట్లాడుతూ.తెలంగాణ కోసం ఎన్నో దశాబ్దాలుగా కొనసాగిన పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ ఒక వేదికగా మారిందన్నారు. కేసీఆర్ దూరదృష్టి, పట్టుదల వల్లే ఉద్యమం సాఫల్యం సాధించిందని తెలిపారు.తెలంగాణ ఉద్యమ కాలంలో విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఏకమై బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, ప్రాంతీయ అసమానతలను తొలగించేందుకు పార్టీ నిరంతరం కృషి చేసిందన్నారు. ఆ పోరాట ఫలితంగానే 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని చెప్పారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లిందన్నారు. రైతులకు సాగునీరు, 24 గంటల విద్యుత్, పేదలకు గృహాలు, మహిళలకు ఆర్థిక సహాయం వంటి అనేక పథకాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిందని వివరించారు. గ్రామీణ అభివృద్ధి, పట్టణ మౌలిక వసతుల మెరుగుదలలో కూడా ప్రభుత్వం విశేష కృషి చేసిందని తెలిపారు. ప్రస్తుతం కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తోందని, భవిష్యత్తులో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ అక్క రజు శ్రీనివాస్ , మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తదితరులు కొమ్ము బాలయ్య, ఎండి సర్వర్ పాషా, పట్టణ అధ్యక్షులుఏద్దండి నరసింహారెడ్డి, చెవుల మల్లేష్ యాదవ్, యాది మల్లేష్ యాదవ్, సంతోష్ రావు, ఈడుగురాళ్ల సంతోష్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ శేషయ్య , కోడే శ్రీనివాస్, గూడూరు భరత్, మేంగని మనోహర్, శీలం స్వామి, కూర సావిత్రి, మేంగని భాగ్యమ్మ, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# సత్యం గౌడ్ కుటుంబానికి టీఆర్ఎస్ నేత అండ



**అంతర్గాం, జనంసాక్షి :** బాధలో ఉన్న కుటుంబానికి.. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకునేందుకే వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ఉందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గత కొన్నేళ్ల నుంచి మానవసేవే మాధవసేవ పరమావధిగా ప్రతి ఒక్కరికి సేవ చేస్తూ ఆపదలో ఆదుకుంటున్నారు వ్యాల్ల హరీష్ రెడ్డి. వీహెచ్ఆర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇదే క్రమంలో రామగుండం నియోజకవర్గం పరిధిలోని పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామానికి చెందిన పడాల సత్యం గౌడ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక కాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న గులాబీ నేత వెంటనే ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్న వారి వెంటే ఉంటానంటూ గత కొన్నేళ్లుగా అన్ని వర్గాల ప్రజల తలలో నాలుకగా మెదులుతున్నారు. ఆయన వెంట పుట్నూరు గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఫౌండేషన్ ప్రతినిధులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ర్యాంకులు సాధించిన కృష్ణవేణి పాఠశాల



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక అడ్డగుంటపల్లి కృష్ణవేణి హై స్కూల్‌లో ఘనంగా ఏడోస్ అకాడమిక్ అవార్డుల ప్రదానోత్సవం సోమవారం జరిగింది. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఆన్లైన్ అకాడమిక్ పరీక్షల్లో దేశవ్యాప్తంగా సుమారు 18 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన 6వ, 7వ, 8వ, 9వ తరగతుల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులను సాధించి పాఠశాలకు విశేష గౌరవాన్ని తీసుకువచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి విజేత విద్యార్థులకు మెడల్స్, ప్రతిభా పత్రాలను అందజేసి అభినందించారు.అలాగే విద్యారంగంలో నూతన విద్యా విధానాలను స్వాగతిస్తూ, వినూత్న బోధనా విధానాలను అమలు చేస్తున్నందుకు గాను పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డినీ “అకాడమిక్ పయొనీర్ (మార్గదర్శకుడు)” అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని అవార్డులు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ఈ విశిష్ట విజయాలు పాఠశాల నాణ్యమైన విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# జన గణన కుల గణన కార్యక్రమంలో

## సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి



**ముస్తాబాద్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ గ్రామంలో వారి నివాసంలో జనగణన మరియు కులగణన( స్వీయ గణన ) కార్యక్రమంలో భాగస్వాములు కావడం జరిగింది.అలాగే జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల జిల్లాలో ప్రతి ఒక్కరూ వారి వివరాలను స్వయంగా నమోదు( స్వీయ గణన ) చేసుకోవాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు ఈ ప్రక్రియలో జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు జిల్లాలో చేపడుతున్న జనగణనలో భాగంగా స్వీయ గణనలో ప్రతి కుటుంబం తమ గృహానికి సంబంధించిన వివరాలను స్వయంగా ఆన్లైన్ ద్వారా ఫోన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు ఇది సులభమైన సురక్షితమైన పారదర్శకమైన విధానమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో ఫారుక్ , ఆర్ఐ రఘు, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట రమణ రెడ్డి , సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్లక్ష్యంతో కొనుగోలు కేంద్రాల్లోనే పేరుకుపోతున్న వరి ధాన్యం..

**○మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలి..**

**○ ధాన్యం కొనుగోల్లను వెంటనే ప్రారంభించాలని తాహాశీల్దార్ కు బీజేపీ నాయకుల వినతి..**

**చిగురుమామిడి ఏప్రిల్27(జనంసాక్షి):**
రైతు ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం మూలంగా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం కుప్పలు పేరుకుపోయి రైతన్నలు అవస్థలు పడుతున్నారని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్ ధ్వజమెత్తారు.బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ తాహాశీల్దార్ ముద్దసాని రమేష్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మండలంలోని 17గ్రామాల్లో దాదాపు 10రోజుల క్రితం కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ఐకేపీ సెంటర్లు ప్రారంభించి ఫొటోలకే పరిమితం అయ్యాయరని మండిపడ్డారు.మండలంలో 60శాతం పైగా వరి కోతలు పూర్తయి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసుకొని వర్ష భయంతో నిద్రలేని రాత్రులు గడుపుతుంటే ఇక్కడి నాయకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద స్థలం లేక రోడ్లపై పోస్తున్నారని దీంతో ప్రమాదాలు నెలకొనే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.యూరియా బస్తాలకు యాపును పెట్టి రైతులను ఇబ్బంది చేశారని, ఇప్పుడు ట్రాక్టర్ లకు జీపీఎస్ అమర్చి ఆన్లైన్ చేస్తేనే అలాట్ మెంట్ వస్తుందని,ఈ విషయంపై అధికారులకే స్పష్టమైన అవగాహన లేదని,కాబట్టి స్థానిక ఎంఎల్ఏ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన మిల్లులకు తరలించే విందగా చర్యలు తీసుకోవాలని లేదంటే రైతులతో కలిసి భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో ఆందోళనలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ గునుకుల పల్లె సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డి, మాజీఉపసర్పంచ్ బుధ్ధర్తి మహేందర్,పడాల శ్రీనివాస్, సాగర్,తులైల వెంకటేష్,గొల్లపల్లి సదాచారి,ధొంత కర్ణకర్,సంధవేని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :**
భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంద తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ( రిజిస్టర్ నెంబర్ జి.445) యూనియన్ లో వివిధ కార్మిక సంఘాల నుండి సుమారు 25 మంది కార్మికులు సీనియర్ కార్మిక నాయకులు జి. రాందాస్ ఆధ్వర్యం లో సోమవారం చేరడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎంప్లాయిస్ కమిటీ ను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా గొంటి సురేంద్ర ప్రసాద్ , ప్రధాన కార్యదర్శిగా లావుడియా. ఫకీర్ దాస్ లు ఎన్నికయినట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నే శశి కుమార్ ప్రకటించారు. వీరితోపాటు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రంలో బి ఎం ఎస్ రాష్ట్ర సంఘటన మంత్రి జె. రామ్మోహన్ జీ, ఎన్ పి డి సి ఎల్ కంపెనీ అధ్యక్షులు శ్రీ రావుల రమణ రెడ్డి, బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, బిఎం ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రవణ్, ప్రధాన కార్యదర్శి తొర్తి శ్రీనివాస్,100 కార్మికులు పాల్గొన్నారు.




## అక్రమ ఇసుక డంపులను సీజ్ చేసిన మైనింగ్ అధికారి జై సింగ్

**జగిత్యాల జిల్లా క్రైమ్ జనంసాక్షి**
జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండలంలోని బొమ్మెన, గంభీర్పూర్ గ్రామాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను జగిత్యాల జిల్లా మైనింగ్ అధికారి జై సింగ్ క్షేత్ర స్థాయిలో పట్టుకొని సీజ్ చేసి తహసిల్దార్ కార్యాలయానికి అప్పగించినట్లు తెలిపారు. అంతా మా ఇష్టం అక్రమ ఇసుక రవాణాపై వచ్చిన జనం సాక్షి శీర్షిక ను స్పందించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మైనింగ్ అధికారులు రెవిన్యూ అధికారులు పోలీస్ అధికారులు క్షేత్ర స్థాయిలో సుమారు 20 అక్రమ ఇసుక డంపులను పట్టుకొని కథలాపూర్ తాసిల్దార్ కార్యాలయానికి అప్పగించినట్లు జిల్లా మైనింగ్ అధికారి జయసింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ ఎస్ఐ సిహెచ్. రవి కిరణ్, రెవిన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు పాల్గొన్నారు.

## అవును జాతీయ ప్రాణిగా గుర్తించాలి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 27(జనంసాక్షి) :**
ఆవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని కోరుతూ,తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్ కు వినతిపత్రం అందజేశారు.ఆవును జాతీయ ప్రాణిగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే గుర్తించాలని కోరుతూ దేశవ్యాప్తంగా నేడు అన్ని తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించడం జరుగుతుందన్నారు. హిందువుల ఆరాధ్య దైవమైన గోమాతను అందరూ పూజించాలని, గోమాతను జాతీయ ప్రాణిగా గుర్తించాలని లేనియెడల ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పే విధంగా మేమంతా నడుస్తామని గోమాతకు చిన్న హాని జరిగినా, ఊరుకునే ప్రసక్తే లేదని తక్షణమే ఈ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ఆవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర గోశాల నిర్వాహకులు బండారి సూర్యం, యువసంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్, గోశాల సభ్యులు లెక్కల గంగాధర్. సాదుల కర్ణాకర్. కొమురవెల్లి శ్రీధర్. అశోక్,తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 4000 మంది సభ్యులతో సంతకాలు చేపించి తాసిల్దార్, జిల్లా కలెక్టర్ , రాష్ట్ర ముఖ్యమంత్రికి, సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.




## కరీంనగర్‌లో అంత్యక్రియల పథకంలో ఆలస్యం

**-మున్సిపల్ అధికారులపై ప్రజల ఆగ్రహం**

**పౌర సరఫరా కార్యాలయ ఫర్నిచర్ ధ్వంసం**

**కరీంనగర్ టౌన్ , ఏప్రిల్ 27(జనంసాక్షి):**
మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కరీంనగర్ నగరంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అంత్యక్రియల పథకం అమలులో ఆలస్యం జరగడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. నిరసనలో భాగంగా పౌర సేవల కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు.నగరంలోని 35వ డివిజన్‌కు చెందిన కొండమీద వెంకటేశం అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. పేద కుటుంబానికి చెందిన ఆయనకు ప్రభుత్వం అమలు చేస్తున్న అంత్యక్రియల పథకం కింద సహాయం అందించాలంటూ ఉదయం 5 గంటలకు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే అధికారులు స్పందించకపోవడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ పరిస్థితుల్లో మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్ ముందుకు వచ్చి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించారు. స్థానికుల సహకారంతో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అయితే అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు మేయర్ సమక్షంలో ఆందోళన చేపట్టారు.ఈ ఘటనలో మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్ పాల్గొనడం వివాస్పదంగా వివాదాస్పదంగా మారింది. పరిస్థితిని సమీక్షించిన మేయర్ సంబంధిత అధికారులను పిలిచి, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధ్యులైన ఉద్యోగులను సస్పెండ్ చేయాలని సూచించారు.ఈ సంఘటన మున్సిపల్ సేవల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తగా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## రాబోయే ప్రభుత్వం మాదే!!!

**- ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం!!!**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 27(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ ఏ నని, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, మాజీ గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపిటిసి సభ్యులు సూర శ్యామ్, ఆరేపల్లి రాకేష్, కూకట్ల గోపి, కనవేనసతీష్, అనుమాల బాపూ రావు, పసడ్ల సంపత్ తదితరులు స్పష్టం చేశారు.సోమవారం బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ జెండా ఆవిష్కరించి అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు గాను ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పారుపల్లి గుణపతి,సీనియర్ బి ఆర్ ఎస్ పార్టీ నేత గర్రెపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు విద్యార్థి జేఏసీ నాయకులు సూర శ్యామ్, మాజీ కౌన్సిలర్ కూకట్ల గోపి,ఆరేపల్లి రాకేష్,యువ నాయకులు కనవేన సతీష్,గాజుల హరీష్, ఆరేపల్లి రాకేష్, బోయిని ముత్యాలు,కల్వల ఓదెలు,అనుమాల బాపూరావు,పసిడ్ల సంపత్, బండి సంపత్,గందె మల్లికార్జున్, సాజిద్, శ్రీనివాస్, నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.

## సర్పంచ్ దీకొండ భూమేష్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్,ఏప్రిల్ 27(జనంసాక్షి) :**
బిఆర్ఎస్ పార్టీ 26,వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం మండలంలోని,ఐత్రాజ్ పల్లి గ్రామంలో సర్పంచ్ దీకొండ భూమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, ఆదేశాల మేరకు సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి మధుసూదన్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దీకొండ భూమేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి అనేది ముఖ్య భూమిక అని, కెసిఆర్ చేసిన అభివృద్ధి దేశానికే



ఆదర్శంగా నిలిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి కెసిఆర్ ఆధ్వర్యంలోని బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని తెలిపారు. ఈ,కార్యక్రమంలో దాసరి రమణారెడ్డి,దాసరి సత్యనారాయణ రెడ్డి ,కల్వల తిరుపతి,న్యాతరి మహేందర్, కల్వల భీమయ్య ,నల్ల రాజేందర్ రెడ్డి,పబ్బతి రాజిరెడ్డి, పున్నం శ్రీనివాస్, దాసరి రమణా రెడ్డి ,ఎర్రం తిరుపతి రెడ్డి, గుడాల మారుతి,కల్వల సంపత్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన సదస్సు



**ముస్తాబాద్ ఏప్రిల్ 27( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం, మొహినికుంట గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ బిలం మురళి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహనకార్యక్రమంవిజయవంతంగానిర్వహించబడింది. ఈ కార్యక్రమం అన్నదాతల అభివృద్ధి . ఈ కార్యక్రమంలో డా. జి. ప్రియదర్శిని, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం. సంధ్యా, టీచింగ్ అసోసియేట్ ముఖ్య అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వాడకం, సాగు ఖర్చులు తగ్గించడం, నేల ఆరోగ్యాన్ని కాపాడడం, పంట మార్పిడి పాటించడం, సాగు నీటి ఆదా, సేంద్రియ పద్ధతుల ప్రోత్సాహం వంటి అంశాలను సవివరంగా వివరించారు.వ్యవసాయ అధికారి ఏవో అనుషా వ్యవసాయానికి సంబంధించిన ప్రభుత్వ సబ్సిడీలు, పథకాలు మరియు వాటి ద్వారా లభించే ప్రయోజనాలపై రైతులకు సమగ్రంగా వివరించారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే, ఆయిల్ పామ్ క్లస్టర్ అధికారి డి. హరీష్ పంటల విభిన్నీకరణలో భాగంగా ఆయిల్ పామ్ సాగు ప్రాముఖ్యతను వివరించి, దీని ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలియజేశారు.విద్యార్థులు ఐ. అక్షర మరియు పి. శ్రీధర్ వర్మీ కంపోస్టింగ్‌పై అవగాహన కల్పించి, సేంద్రియ ఎరువుల తయారీ విధానం ఉపయోగాలను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి. మురళి , కూడా పాల్గొని, రైతులు ఈ కార్యక్రమం ద్వారా కొత్త పద్ధతులను అవలంబించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది రైతులు హాజరై, కార్యక్రమంపై సానుకూలంగా స్పందించారు. రైతులు తమ అభిప్రాయాలు, ఆశలు తెలియజేసి, మరింత అభివృద్ధి కోసం సూచనలు కూడా చేశారు. కార్యక్రమం రైతులలో చైతన్యం పెంచడంలో ముఖ్య పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు.

# కో ఆప్షన్ సభ్యుల ఎంపికలో సమతుల్యం పాటించిన వొడితల ప్రణవ్



**హుజురాబాద్, ఏప్రిల్ 27 (జనం సాక్షి ) :** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హుజురాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ముగిసింది.మొదటి నుండి ఉత్కంట రేపిన ఈ ప్రక్రియ సోమవారంతో తెరపడింది. ముందుండి అన్నీ తానై అటు మున్సిపల్ ఎన్నికల్లో, ఇటు కో ఆప్షన్ ఎన్నికల్లో తన మార్క్ చూపెట్టాడు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. ఓ వైపు అసంతృప్తులను బుజ్జగిస్తూ పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం చేస్తూ,హుజురాబాద్ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ బంపర్ మెజారిటీ సాధించింది.కో ఆప్షన్ ఎన్నికల్లో కూడా సమతుల్యం పాటించారు.బీసీ,ఎస్సీ,మైనారిటీ ఇలా అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని మరోసారి రుజువుచేశారు.కో ఆప్షన్ సభ్యులుగా గొట్టే జమదగ్ని,ఆలేటి సుశీల,మహమ్మద్అబ్దుల్అలీం,ఫరీదబేగం ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన వారు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఇన్నాళ్లు పార్టీ కోసం కష్టపడి పని చేశామని ఆ శ్రమను గుర్తిస్తూ మాకు ఈ బాధ్యత అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు,ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతర ప్రణవ్ మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ,ప్రజల మెప్పు పొందేలా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ నుండి భద్రాచలంకు నూతన బస్ ప్రారంభం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27(జనం సాక్షి)** ఏములవాడ రాజన్న ఆలయం నుండి భద్రాద్రి రాముడి ఆలయానికి వేములవాడ డిపో నుండి సోమవారం నూతన బస్ సర్వీస్లను ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రారంభించారు.ఇటీవల ఆర్టీసీ కార్మికులు సమ్మెలో మృతి చెందిన శంకర్ గౌడ్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల శ్రీశైలంకు నూతన బస్ సర్వీస్లు ప్రారంభం చేసుకున్నమని,త్వరలోనే బాసరకు నూతన బస్ సర్వీస్ ప్రారంభం చేస్తామన్నారు.అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సిఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారన్నారు.ఆర్టీసీ కార్మికులు సమ్మె జరిగినపుడు వారి సమస్య ను వారి జీవితంగా చూస్తే మరికొందరు దానిని రాజకీయంగా చూసారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు 56 రోజుల సమ్మె చేస్తే వారిని సెల్ఫ్ డిస్మిస్ చేస్తా అన్నారు. సుమారు 32 మంది మరణిస్తే వారి కుటుంబ సభ్యులను ఏ బిఆర్ఎస్ నాయకుడు వచ్చి పరమర్శించలేదని విమర్శించారు.ఆనాడు వారికి అండగ కాంగ్రెస్ పార్టీ ఉందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులు సమస్యలను కేవలం మూడు రోజుల్లోనే ముగింపు చేశారన్నారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రుల బృందం 14 గంటల పాటు ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి వాటిని సఫలం



చేశారన్నారు.ప్రజా ప్రభుత్వం కార్మికుల గౌరవాన్ని కాపాడిందన్నారు.ఆర్టీసీ మనది మన అందరిది, ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయాలన్నారు.సంస్థను కాపాడుతూ దాని మనుగడకు పాటు పడాలని,రూ 150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు.త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ తో రాజన్న ఆలయ అభివృద్ధిపై ఒక సమావేశం ఏర్పాటు చేసి అబివృద్ధికి మరిన్ని నిధులు మంజూరుకి కృషిచేస్తామన్నారు.ఆయన వెంట బస్ డిపో మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు,వైస్ చైర్మన్ నరాల శేఖర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,కనికరపు రాకేష్, ఆర్టిసి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భా దినోత్సవం

**గంభీరావుపేట ఏప్రిల్ 27(జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా,గంభీరావుపేట మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తెలంగాణ తల్లికి పూలమాల అలంకరణ చేసి అమరవీరులకు నివాళులు అర్పించారు , వారు మాట్లాడుతూమన నాయకులు, కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ఎలా నడిపించడం జరిగిందో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపారని తెలిపారు, ఏప్రిల్ 27 తెలంగాణ ఆత్మగౌరవ జెండా ఏదైనా చరిత్ర సృష్టించిన రోజు తెలంగాణ రాష్ట్ర అనుకొన్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఘనత, 2001 ఏప్రిల్ 27న కెసిఆర్ ఎగరవేసిన గులాబీ జెండా నేడు తెలంగాణ ప్రగతి ఆత్మగౌరానికి ప్రత్యేకత నిలిచినా రోజు అని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులతో పాటు, ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామ గ్రామాన బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (జనంసాక్షి)** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని గ్రామ గ్రామాన భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ప్రతి గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.వేములవాడలో తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు.అర్బన్ మండలంలో మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి లు మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పిన ఘనమైన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పదేళ్ల పాటు రాష్ట్రం అగ్రపథాన నిలిచిందనీ, పార్టీ 26వ వసంతంలోకి అడుగుపెట్టడం గర్వకారణమన్నారు. కార్యకర్తలే పార్టీకి బలమైన పునాదని,ప్రతి కార్యకర్తను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందనీ రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పైన పోరాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు.కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్టాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసుకున్నామని ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు అరిగోస పడుతున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి వెనక్కి వెల్లిందని ఆరోపించారు. ప్రజలంతా కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని,తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ సచ్చుడో,తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఉద్యమం కొనసాగిందని వారు గుర్తు చేశారు.26 ఏండ్ల ప్రస్థానంలో 13ఏండ్లు ఉద్యమ పార్టీగా ఆ తర్వాత 10 ఏండ్లు పాలక పార్టీగా ఎన్నో చారిత్రక ఘట్టాలకు, అభివృద్ధి నమూనాకు వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే పదాలకే కొత్త భాష్యం చెబుతూ దేశానికే మార్గదర్శకంగా బీఆర్ఎస్ నిలిచిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గన్నేరువరం, ఏప్రిల్ 27 (జనంసాక్షి):** గన్నేరువరం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సోమవారం భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. 17 గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మీసాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ జెండాను మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మడుగుల రవీందర్ రెడ్డి, పార్టీ నాయకులు పుల్లెల లక్ష్మణ్, న్యాత సుధాకర్, మర్రి వెంకటమల్లు,గొల్లపెల్లి రవి,బూర శ్రీనివాస్, సమ్మెట అనిల్, గంప మహేష్, మండలంలోని సర్పంచులు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసి లు, ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహణ

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 27 ( జనం సాక్షి)** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని చింతకుంటలో బీఆర్ఎస్ పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ పార్టీ జెండాను ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ అని, రాష్ట్ర సాధనతో పాటు పదేళ్ల పాలనలో అభివృద్ధిలో ముందంజలో నిలిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావుదని కొనియాడారు. ప్రజలు మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజల



సమస్యలపై పోరాడుతూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుగ్గిళ్ళ జయశ్రీ, నలువాల పుష్పలత-రవీందర్, అలీ, గడ్డి ప్రదీప్, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, గంగాధర చందు, మీర్ సౌకత్ అలీ, బొంకూరి మోహన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోమాతను రాజ్యమాతగా ప్రకటించాలి

## తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసిన నాయకులు

**ముత్తారం ఏప్రిల్ 27(జనంసాక్షి)**
భారతదేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గోమాత గౌరవ దినోత్సవం సందర్భంగా గోమాతకు రాజ్యమాత హోదా కల్పించాలని, దేశంలో గోవధను పూర్తిగా నిర్మూలించాలని సోమవారం ముత్తారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి కి గోరక్షక కమిటీ సభ్యులు మల్లోజ్జుల నవీన్ శర్మ, ఎర్రబెల్లి హరీష్ రావు,దాసరి ప్రశాంత్, నరెడ్ల గంగారాం, సమ్మెట దినేష్, రాజ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రపతి, ప్రధానమంత్రి,గవర్నర్,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి తహశీల్దార్ ద్వారా వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు, గోమాతను జాతీయ ఆరాధన,జాతీయ వారసత్వం, జాతీయ దేవతగా గుర్తించి గౌరవ హోదా కల్పించాలని కోరారు. అలాగే దేశవ్యాప్తంగా గోవధ నిషేధానికి కఠిన చట్టం తీసుకురావాలని ,ప్రతి రాష్ట్రంలో అటవీ లేదా మేత భూముల్లో కనీసం ఒక గో సంరక్షణ కేంద్రం, ప్రతి గ్రామ పంచాయతీలో నిరుపేద రైతుల కోసం నంది శాలలు, జిల్లా స్థాయిలో పంచగవ్య ఆసుపత్రులు ఏర్పాటు



చేయాలనఅన్నారు.. ఆవుల అక్రమ రవాణా,గోవధకు పాల్పడే నేరస్తులకు జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు అమలు చేయాలని,హైవేలపై పశు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, గాయపడిన పశువులకు అంబులెన్స్ అత్యవసర వైద్యం కల్పించాలని కోరడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా గో సేవ, గో రక్షణ, గో గౌరవ లక్ష్యంగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటే జులై 10న కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞత కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఒకవేళ నిర్దేశిత గడువులో ఫలితం రాకపోతే అన్ని జిల్లాలు,తహసిల్దార్ కార్యాలయాల వద్ద సాధువులు,గోభక్తులతో కలిసి భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# సిరికొండ మండలం లో గోసంరక్షణ కోసం వినతి

## తహసీల్దార్‌కు దరఖాస్తు సమర్పణ

**సిరికొండ, ఏప్రిల్ 27 (జనంసాక్షి)**
సిరికొండ మీదుగా గోవుల అక్రమ రవాణా జరుగుతున్నందున, గోసంరక్షణ కొరకు చర్యలు తీసుకోవాలని సోమవారం సిరికొండ తహసీల్దార్ బి. రవిందర్ రావుకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ?



గోసమ్మాన్, ఆహ్వాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గో సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించినట్లు వారు తెలిపారు. వాటికీ సంబంధించిన కొన్ని ముఖ్య పత్రాలను తహసీల్దార్ కు అందించినట్లు వారు పేర్కొన్నారు.గోసంరక్షణకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కొన్ని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కూడా తహసీల్దార్ కు అందించినట్లు వారు చెప్పారు. గోమాత రక్షణ కొరకు కఠిన చట్టాలు తీసుకు రావాలి, గోమాతకు జాతీయ స్థాయిలో తగిన గుర్తింపు కల్పించాలి, గోవుల రక్షణ కొరకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి, తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర రాజ్యమాతగా ప్రకటించాలి, గోవుల అక్రమ రవాణా వాటి సంవారాన్ని నిషేధించాలనె డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కు అందించినట్లు వివరించారు. అలాగే మేము ఇచ్చిన వినతి పత్రాలను భారత దేశ ప్రధానమంత్రి రాష్ట్రపతిలకు పంపించాలని తహసీల్దార్ను కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ధర్పల్లి బాబురావు, బిజెపి నాయకులు బచ్చు మారుతీ, జంగం బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## సిరికొండ మండల కేంద్రంలో ఘనంగా బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సిరికొండ, ఏప్రిల్ 27(జనంసాక్షి)**
భారత రాష్ట్ర సమితి (ఃఖీూ) పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, సిరికొండ మండలం రావుట్ల, చీమనపల్లి, గడ్కోల్ మరియు సిరికొండ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన, బిఅర్ఎస్ మండల అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ కింది ముఖ్యాంశాలను వెల్లడించారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవన్న గారు మరియు యువ నాయకులు బాజిరెడ్డి జగనన్న గారి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఈ సందర్భంగ తేలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గో సమితి ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం

### గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి: జెవికె శర్మ

పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 27 (జనంసాక్షి):
పెద్ద కొడప్గల్ గోమాత సమితి ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ రాజశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జోషి వెంకటకృష్ణ శర్మ మాట్లాడుతూ... గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గోసంరక్షణ, గోవద నిర్మూలనతో పాటు గోవులను జాతీయ జంతువులుగా ప్రకటించాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు, సుమారు 600 మందితో సంతకాలు చేయించి తహసిల్దార్ కు వినతి పత్రాల రూపంలో అంద జేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజయ్య, హిందూ సంఘాల సభ్యులు జోషి వెంకటకృష్ణ శర్మ, రాము, నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.






## ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం

**పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 27 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగణన యొక్క ముఖ్య ఉద్దేశం, ఏవిధంగా చేయాలి, లాభాలు, సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఏ విధంగా చేయించాలి అనే దానిపై శిక్షణ ఇచ్చారు. మూడు రోజులపాటు శిక్షణ ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బీ. రాజశేఖర్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఎంపీఎస్ఓ సాయిలు, శిక్షణ నిపుణులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మ ఒడి

### పౌష్టిక ఆహారం తీసుకోవాలి: డాక్టర్ ఉమాకాంత్

**పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 27 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అమ్మ ఒడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాకాంత్ మాట్లాడుతూ.. అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా 18 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు మందులను అందజేసినట్లు, తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం, జాగ్రత్తలను సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమాకాంత్, సిబ్బంది, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని కలసిన ఇబ్రహీంపూర్ రైతులు

## వంతెన నిర్మాణంకు నిధులు మంజూరు

**ఎడపల్లి, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :**
పేదల పెన్నిధి, రైతు పక్షపాతి, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించే బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని సోమవారం ఇబ్రహీంపూర్ రైతులు వంతెన నిర్మాణంతో పాటు రోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మాజీ సర్పంచ్ జనగాం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కలవడం జరిగింది. ఎన్నో ఏళ్ల నుండి ఇబ్రహీంపూర్ రైతులు ఎదురుచూస్తున్న కళ బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి నెరవేర్చేందుకు అడుగులు పడ్డాయని చెప్పవచ్చు. ఈ మేరకు హైదరాబాదుకు ఇబ్రహీంపూర్ రైతులు మినీ బస్సులో వెళ్లి ఆయనను కలవడంతో పాటు వంతెన నిర్మాణం లేకపోవడంతో రైతులు పడుతున్న కష్టాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వందల శివారు గలిగిన ఇబ్రహీంపూర్ శివారుకు రైతులు వెళ్లేందుకు ప్రతి సంవత్సరం పులి చెరువు కింద గల వాగుపై వంతెన నిర్మాణం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వర్షాకాలంలో అయితే రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు ఎరాజ్ పల్లి, మంగళ్ పాడ్ గ్రామాల మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయాలను అవగతం చేసుకున్న బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెంటనే స్పందించి ఈనెల 29 తేదీన బోధన్ పర్యటనలో భాగంగా వచ్చి పంచాయతీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తానని చెప్పినట్లు రైతులు స్పష్టం చేశారు. ఈ వంతెన నిర్మాణంతో ఎన్నో ఏళ్ల నుండి ఇబ్రహీంపూర్ రైతులు ఎదురుచూస్తున్న చిరకాల కల నెరవేరుతుందని రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని కలిసి సన్మానించిన వారిలో జనగం మోహన్ రెడ్డి, బంజ కామప్ప, అంబయ్య, బట్టు మల్లయ్య, కృష్ణారెడ్డి, అబ్బరెడ్డి, కంచరి రమేష్, న్యావనంది గంగాధర్ ఇతర రైతులు ఉన్నారు.

## ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎలిగేడు మండల అరవైశ్య సంఘం నాయకులు

**ఎలిగేడు,ఏప్రిల్ 27(జనంసాక్షి) :**
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి నీ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగల జాబితాలో చేర్చినందుకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు ను ఆదివారం శివపల్లి లోని ఆయన గృహము లో ఎలిగేడు మండలం ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు కృతజ్ఞతగా సన్మానించి వాసవి మాత మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఎలిగేడు మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు యెల్లెంకి రాజేశం మాట్లాడుతూ, చిరకాల ఆకాంక్ష వైశ్యుల కుల దైవం అయిన అమ్మవారి జయంతిని ప్రభుత్వ పండుగ గా ప్రకటించడం హర్ష నీయమణి, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్యవైశ్య ఛైర్మెన్ కల్వ సుజాత కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు,కోశాధికారి కేశెట్టి నాగభూషణం,ఎలిగేడు సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు తాటిపల్లి రమేష్ బాబు,కేశెట్టి విద్యాసాగర్,ధర్మారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కేశెట్టి రాఘవేంద్ర, ఆర్యవైశ్య సంఘం నాయకులు మల్యాల రమణయ్య,కేశెట్టి కాశినాథం, లక్ష్మణ్ కుమార్,పాత మారుతి,మల్యాల వెంకటేశం, వేణుగోపాల్, పాత సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గుండెల్లో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ రోజు

**కెసిఆర్ తెలంగాణ తీసుకురాకుంటే భారత దేశ చిత్రపటంలో తెలంగాణ ఉండేది కాదు**

**మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కూర్చునేవరకు పోరాటం చేస్తాం**

**బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 27;(జనంసాక్షి)** తెలంగాణ ప్రజల గుండెల్లో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ రోజు అని, కెసిఆర్ తెలంగాణ తీసుకురాకుంటే భారత దేశ చిత్రపటంలో ఉండేది కాదని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.గ్రామ గ్రామాన కారు ,సారు ,కేసీఆర్ అంటున్నారు. రేవంత్ పోవాలి కెసిఆర్ రావాలంటూ నినాదాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సిర్పరాజు, సుజత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, అభిలాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కాకుంటే ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తాయి- సిపిఐ

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 27:(జనంసాక్షి)**

సిపిఐ జిల్లా కార్యలయంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం వై.ఓమయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ×సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు కామ్రేడ్.పశ్య పద్మ హాజరై మాట్లాడుతూ ఈ సంవత్సరం ఏప్రిల్ 1 నుండి దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ వల్ల ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో కార్మికులకు హక్కులు లేకుండా కార్పొరేట్ శక్తుల నిర్ణయాలు అమలయ్యే కుట్ర జరుగుతుందని ధ్వజమెత్తారు. గత పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను ప్రభుత్వాలు ఆమోదించిన కనీస వేతన జీవోలు మరియు కార్మిక చట్టాల ప్రకారం కార్మిక వర్గానికి రావాల్సిన కనీస వేతనాలు రాక ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని తెలిపారు 1886 మే 1న చికాగో నగరంలో జరిగిన కార్మిక ప్రాణ త్యాగ ఫలితంగానే ఎనిమిది గంటల పని విధానం అమలైందని మళ్లీ 140 సంవత్సరాల తర్వాత పని గంటల కోసం, కనీస వేతనాల కోసం పోరాటానికి సిద్ధమయ్యే విధంగా కార్మిక వర్గం మే 1న ప్రతిమపూనాలని కార్మిక పోరాటానికి సిపిఐ మద్దతు ఉంటుందని అన్నారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే.భూమయ్య, జిల్లా నాయకులు యం.స్వరూప రాణి, బి.రఘురాం పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించింది

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్**

**కమ్మర్పల్లి ఏప్రిల్ 27(జనంసాక్షి)**

స్వరాష్ట్ర సాధన కోసమే ఆవిర్భవించిన పార్టీ బిఆర్ఎస్ ఎన్నో సంవత్సరాల స్వరాష్ట్ర ఆకాంక్షకు 2001 ఏప్రిల్ 27 బి ఆర్ ఎస్ పార్టీ ఒక వేదికగా నిలిచిందని స్వరాష్ట్ర సాధన లో కేసీఆర్ నాయకత్వం లో బిఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ పేర్కొన్నారు.సోమవారం రోజున మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండాను పట్టణ అధ్యక్షుడు కొంటికంటి నరేందర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొంటి కంటి నరేందర్ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థులు, యువత,ఉద్యోగులు,రైతులు ఇలా అన్ని వర్గాలను ఏకతాటిపై తీసుకువచ్చిన ఘనత కెసిఆర్ నాయకత్వం బిఆర్ఎస్ పార్టీ దేనని గుర్తు చేశారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్,మాజీ సర్పంచ్ గడ్డం స్వామి,మైనార్టీ మండల అధ్యక్షులు హైమద్ హుస్సేన్,యూత్ అధ్యక్షుడు కొత్తపల్లి రఘు,పార్టీ సీనియర్ నాయకులు బద్దం రాజేశ్వర్, కటికే శ్రీను,రెంజర్ల మహేందర్,తీగేల హరీష్,కోరే నర్సయ్య,తంబల రాకేష్,శ్రావణ్,మురళి,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దుర్షేడ్ - గోపాల్‌పూర్ మార్గంలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపాలి

**కార్పొరేటర్ భూపతి వినతి**



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 27 ( జనంసాక్షి)** కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని దుర్షేడ్?గోపాల్‌పూర్ ఫ్లైఓవర్ మార్గంలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపాలని కోరుతూ 4 డివిజన్ కార్పొరేటర్ భూపతి డిపో మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రాంతంలో సుమారు 20 వేల మంది నివసిస్తున్నారని, దుర్షేడ్?గోపాల్‌పూర్ ఫ్లైఓవర్ ద్వారా నగరానికి, ఇతర ప్రాంతాలకు వెళ్లే వారికి సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు ప్రతిరోజూ ప్రయాణంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రస్తుతం ఈ మార్గంలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలవకపోవడంతో ప్రజలు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తోందని వినతిలో వివరించారు. ఫ్లైఓవర్ వద్ద స్టాప్ ఏర్పాటు చేసి, ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగేలా చర్యలు తీసుకుంటే ప్రజలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని అన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ భూపతి డిపో మేనేజర్‌ను కోరారు.

# గొర్రెల దొంగలను కఠినంగా శిక్షించాలి

**ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ హడక్ కమిటీ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ డిమాండ్**



**గన్నేరువరం, ఏప్రిల్ 27 (జనంసాక్షి):** గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులపై నిఘా ఉంచి, వారిని కఠినంగా శిక్షించాలని ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అడక్ కమిటీ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం ఖాసింపేట గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న గొర్రెల దొంగతనంపై సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధిత గొర్రెల కాపరికి పరామర్శ... ఖాసింపేట గ్రామానికి చెందిన గొర్రెల కాపరి సందవేని నాగరాజు యాదవ్ కు చెందిన గొర్రెను దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న మల్లేశం యాదవ్, అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరపు సత్యనారాయణ యాదవ్, కాల్వ సురేష్ యాదవ్ కలిసి నాగరాజును ఆయన గొర్రెలు మేపే స్థలం వద్దకు వెళ్లి పరామర్శించారు. జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని, ఆయనకు ధైర్యం చెప్పారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అనంతరం యాదవ సంఘం నాయకులు గన్నేరువరం ఎస్సై నరేందర్ రెడ్డిని కలిసి కేసు నమోదు చేసి ఇలాంటి చర్యలు ఎవరు చేపట్టకుండా చూడలాని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టపడి గొర్రెలను పెంచుకుంటున్న కాపరుల పొట్ట కొడుతున్న దొంగలను వెంటనే పట్టుకోవాలి. ?మండలంలో పశువుల దొంగతనాలు జరగకుండా నిఘా పెంచాలి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ఇతరులకు భయం కలగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు సందవేని ప్రశాంత్ యాదవ్, ఖాసింపేట గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు బొజ్జ ఎల్లయ్య యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగయ్య, అయిలయ్య ,సహకార సంఘం నాయకులు, ఇతర సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి :తాసిల్దార్ పుష్పలత

**రుద్రంగి ఏప్రిల్ 27 (జనంసాక్షి)**



రుద్రంగి మండల కేంద్రంలో గల కొనుగోలు కేంద్రాలను సోమవారం స్థానిక తాసిల్దార్ పుష్పలత పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని మాచర్ వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులో పోసి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు మార్కెట్ యార్డులోకి తెచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన కాంటా పెట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు**



**వీణవంక ఏప్రిల్ 27 (జనంసాక్షి):** వీణవంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురికాగా ఇటీవల చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో మండలంలోని 16 గ్రామాలకు గాను 33 మంది లబ్ధిదారులకు11 లక్షల77వెయ్యిల రూపాయల చెక్కులు రావడం జరిగింది. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు చేతుల మీదిగా సోమవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో లబ్ధిదారులకు అందించడం జరిగింది. లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు,ప్రణవ్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్,గంగాడి తిరుపతి రెడ్డి,పంజాల సతీష్,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్,పుదరి అనిల్,మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి,సతీష్,మాజీ సర్పంచ్ లు కర్ర తిరుపతి రెడ్డి,పార్లపల్లి రమేష్,పంజాల సతీష్, పానుగంటి మధుకర్ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## బాన్సువాడలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బాన్సువాడ ఏప్రిల్ 27 (జనంసాక్షి)**

బాన్సువాడ పట్టణంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే బాజీ రెడ్డి గోవర్ధన్ సూచనలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి, పార్టీ స్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ అమరవీరులు, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్‌కు పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో జెండా ఆవిష్కరణలు నిర్వహించి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు అంజిరెడ్డి, బోడ చందర్, రత్న కుమార్, సాయిబాబా, కౌన్సిలర్లు ఫెరోజ్ ఖాన్, ఖలీల్ ఖాన్, మాక్బూల్, మాజీ కౌన్సిలర్ బాడి శ్రీనివాస్, అక్బర్, ఇషాక్, రమేష్ యాదవ్, అందె రాజు, ఉబెద్, గంగారాం, కృష్ణ, మహేష్, శివ సూరి, జావీద్, రజాక్, ఖాలెత్, అంజి తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర నాయకులు పాశం కుమార్

**ఇందల్వాయి ఏప్రిల్ 27 (జనంసాక్షి)**



ఇందల్వాయి మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చిలువరి దాస్ అనంతరం రాష్ట్ర నాయకులు పాశంకుమార్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈ రోజు మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా 2001లో జలదృశ్యంలో పురుడు పోసుకున్న బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రయాణంలో అనేక ఒడిదుడుకులను తట్టుకుని నిలబడ్డది అని పార్టీ నాయకులు అన్నారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే పార్టీ బలోపేతానికి పిలుపునిస్తుందని రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పిలుపుమేరకు పార్టీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా ఉండాలని దాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మాజీ ఉప సర్పంచ్ రాము చంద్రాయన్ పల్లి సర్పంచ్ అరటి రఘు చింతల దాస్ పిండి గంగాధర్. క్రాంతి టీ కాశీరాం. రాజేందర్. శ్రీనివాస్. కమ్మరి శ్రీనివాస్ మండల్ నాయకులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 :(జనం సాక్షి)**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 128 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో పాటు జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్నలకు, డీపీఓ శ్రీనివాస్ రావు, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రైస్ మిల్ ను తనిఖీ చేసిన తహసిల్దార్

**ముస్తాబాద్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)**



ముస్తాబాద్ మండలములోని నామాపూర్ శివారులోని శ్రీమన్నారాయణ రైస్ మిల్ ను మండల తహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఫారూఖ్ సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ధాన్యాన్ని వెంటనే అన్ లోడ్ చేసుకోవాలని,రైస్ మిల్ లో ధాన్యములో కోత విధిస్తే ఆ రైస్ మిల్ పై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని త్వరగా కొనుగోలు కేంద్రానికి వెళ్ళేలా సహకరించాలని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యపు కొనుగోలు పూర్తయ్యే వరకు రైస్ మిల్ ల నుండి రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా నేటినుండి అధికారుల నిరంతర నిఘా రైస్ మిల్ ల పై వుంటుందని,రైస్ మిల్ ల నుండి రైతులకు ఎలాంటి ఇబ్బందులూ ఎదురైన, ఆ రైస్ మిల్ పై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చలివేంద్రం ప్రారంభం



**చొప్పదండి, ఏప్రిల్ 27 (జనం సాక్షి):**

చొప్పదండి వెంకటేశ్వర మణికంఠ ఆలయ సమీపంలో వోపా చొప్పదండి నియోజకవర్గ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత-శ్రీనివాస్ ప్రారంభించారు . ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని ప్రజలు ప్రయాణికులు నీటిని వృధా చేయకుండా చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా జిల్లాలో ప్రతి చలివేంద్రానికి పదివేల ఆర్థిక సహాయం అందిస్తున్న ఓఫా రాష్ట్ర కోకన్వీనర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు కట్ట విష్ణువర్ధన్ ,రాష్ట్ర ఉప కన్వీనర్ వేములవాడ ద్రోణాచార్యులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ - గంగయ్య, కౌన్సిలర్లు ముద్దం రాజేశ్వరి - తిరుతి గౌడ్, వోపా చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులు పెద్ద పెద్దపల్లి లక్ష్మణాచారి , ప్రధాన కార్యదర్శి చిలకనూరి మహేష్ , ఆర్థిక కార్యదర్శి గోల్కొండ శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు వడ్లూరి బ్రహ్మానందం ,గౌరవ అధ్యక్షులు గాలిపెల్లి బ్రహ్మానందం , ఈదులై నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# గొర్రె ను ఎత్తుకెళ్లిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు..

**గన్నేరువరం, ఏప్రిల్ 27 (జనంసాక్షి):**

గన్నేరువరం మండలంలోని ఖాసీంపేట గ్రామ శివారులో ఆదివారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గొర్రెను ఎత్తుకెళ్లిన సంఘటన తెలిసిందే.. బాధితుడు సంధవేణి నాగరాజు ఆదివారం గన్నేరువరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు మేరకు ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి. నరేందర్ రెడ్డి తెలిపారు.






## బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా సంటి మహేష్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (జనంసాక్షి)**

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా వేములవాడ చెందిన సంటి మహేష్‌ను నియమించిన్నట్లు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆత్మకూరి కాంతికిరణ్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం కాంతికిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డా. గౌతమ్ రావు సంటి మహేష్‌కు నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా కాంతికిరణ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, ఆదర్శాలకు అంకితభావంతో పనిచేయాలని,నీతి,నిజాయితీ, నిబద్ధతతో క్రమశిక్షణ పాటిస్తూ సహచర కార్యకర్తలు,పార్టీ కమిటీలతో సమన్వయంగా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టి పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలన్నారు. అన్ని వర్గాల్లో పార్టీ విస్తరణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సంటి మహేష్ మాట్లాడుతూ తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్,బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, కుమ్మరి శంకర్,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డవేని గోపి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి,ఎస్సీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని సంటి మహేష్ తెలిపారు.



## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

### గో ఆరాధన ఉద్యమం పేరుతో ఎమ్మార్వో కు వినతిపత్రం..

నందిపేట ఏప్రిల్ 27 జనం సాక్షి:

రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో గో ఆరాధన ఉద్యమ ఆహ్వానం పేరుతో హిందూ యువకులంతా ఒక కమిటీగా ఏర్పడి మండలంలో సంతకాల సేకరణ చేపట్టి సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మెమొరండాన్ని మర్పించారు. ఈ సందర్భంగా ఉప మండల భౌతి ప్రముఖ్ గౌలికర్ యాధిలాల్ మాట్లాడుతూ... భారతదేశ సంస్కృతి సంప్రదాయంలో గోమాత ప్రాముఖ్యత ఎంతో గొప్పదని, తరతరాల నుండి హిందూ కుటుంబాలలో గోవు ఒక కుటుంబ సభ్యుని వలె పవిత్రమైన బంధంతో జీవనం సాగుతూ వస్తుందని, ప్రతి ఇంట్లో గోవును తల్లితో సమానంగా పూజిస్తాడని, అటువంటి గోవు ఈరోజు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని, గోహత్యలను ఆపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, గోవును రక్షించేందుకు కఠిన చట్టాలు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకే ఈరోజు గో ఆరాధన ఉద్యమం పేరుతో సంతకాలు చేసి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండల కార్యాలయంలో తాసిల్దార్ కు అందజేయడం జరుగుతుందని, తాసిల్దార్ ద్వారా గవర్నర్కు, రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ప్రధానమంత్రి కి, రాష్ట్రపతికి పంపాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని, అలాగే ప్రతి హిందువు గోవును తల్లితో సమానంగా, ఇష్ట దైవంగా పూజిస్తారని, అంతటి పూజనందుకుంటున్న గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని ప్రధాన డిమాండ్తో మెమోరండం సమర్పించడం జరిగిందని తెలిపారు. కంద వ్యవస్థ ప్రముఖ్ శశి కుమార్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు నాగ సురేష్, బిజెపి సీనియర్ నాయకులు శ్రీను గౌడ్, కుమ్మరి ప్రవీణ్, ఉమ్మెడ అశోక్, దమ్మాయి రాకేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆబాది జమ్మికుంట రైతు వేదిక నందు “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్..

**జమ్మికుంట, ఏప్రిల్ 27 (జనంసాక్షి):** జమ్మికుంట మండలంలోని ఆబాది జమ్మికుంట రైతు వేదిక నందు మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ ఆధ్వర్యంలో “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” మొదటి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా వ్యవహరించిన శాస్త్రవేత్త డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రైతులు మేలైన విత్తన రకాలను ఎంపిక చేసుకోవాలని కోరారు. అలాగే మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను పండించడం వలన అధిక ఆదాయాన్ని అర్జించవచ్చని తెలిపారు. నిర్ణీత మోతాదులో యూరియాను వాడడం వలన పంట ఆరోగ్యంగా ఉండి చీడపీడల బెడద తగ్గుతుందని తద్వారా సాగువ్యయం తగ్గుతుందని తెలిపారు. రైతులు పంటలకు సాగునీటిని అవసరానికి మించి వాడకుండా ప్రకృతిని కాపాడడంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. సేంద్రియ పద్ధతులలో పంటల సాగు చేయడం వలన నేల ఆరోగ్యంగా ఉండి, ప్రకృతి కాలుష్యం కాకుండా భావితరాలకి ఆరోగ్యకరంగా ఉంచాలని తెలియజేశారు. తదుపరి హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు





సునీత మాట్లాడుతూ భూసార పరీక్షల కొరకు ఆసక్తి ఉన్న రైతులు వారి యొక్క పంట పొలాల నుంచి మట్టిని సేకరించి కేవీకే జమ్మికుంట నందు మట్టి పరీక్ష చేపించు కోవాలని సూచించారు. మట్టి నమూనా సేకరణ విధానాన్ని వ్యవసాయ విస్తరణ అధికారుల నునీడి తెలుసుకోవచ్చని తెలియజేశారు. పచ్చి రొట్టె ఎరువులైన జీలుగ, జనుము కొరకు వేచి చూడకుండా ఇంట్లోకాని, మార్కెట్లో కానీ అందుబాటులో ఉన్న పెసర, మినుము, కంది, జొన్న, మొక్కజొన్న విత్తనాలను కలుపుకొని ఎకరాకి 6 నుండి 8 కిలోలు భూమిలో చల్లుకొని 40 రోజుల వ్యవధిలో దున్నేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పారాక్వాడ్ గడ్డి మందు అమ్మకాలను మే 30వ తేదీ వరకు నిషేధించింది కనుక రైతులు ఈ గడ్డి మందులను కొనుగోలు చేయవద్దని, ఒకవేళ ఎవరైనా అమ్మాలని చూసిన వ్యవసాయ శాఖ వారికి సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. నాచురల్ ఫామింగ్ పద్ధతిలో పంటల సాగు చేయడం వలన మనుషుల ఆరోగ్యం తో పాటు భూమి కూడా ఆరోగ్యం గా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కవిత, అంకిత, నాచురల్ ఫామిలీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమారస్వామి, కోమల, మాచినపల్లి, జగ్గయ్యపల్లి, పెద్దనీపల్లి రైతులు పాల్గొన్నారు.



## ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు

**ముత్తారం ఏప్రిల్ 27(జనంసాక్షి)** ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు-అన్నదాతలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన పొలాస, జగిత్యాల వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు టి. అర్చన, రమేష్ సంయుక్తంగా ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పిచారు. ఈ సందర్భంగా ఎరువుల యాజమాన్యం, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం, వరి పత్తి మొక్కజొన్న, వరి, మిరప, పంట సాగులో తీసుకోవాల్సిన మెళకువలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నవీన్, ముత్తారం వ్యవసాయ అధికారి అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలేఖ, తోపాటు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు



## సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో పులిహోర వితరణ

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 27:(జనంసాక్షి)** ఆయా సమస్యలపై అర్జీలు సమర్పించేందుకు ప్రజావాణి కార్యక్రమానికి తరలివచ్చే వారి కోసం సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో పులిహోర వితరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా పులిహోర పంపిణీ చేశారు. వేసవి ఎండలు తీవ్రరూపం దాలుస్తున్న నేపథ్యంలో, ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల కోసం పులిహోర పంపిణీ కార్యక్రమం చేపట్టామని, ప్రతి సోమవారం దీనిని కొనసాగిస్తామని సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ప్రతినిధులు తెలిపారు. కాగా, రాజస్థానీ వాకర్స్ గ్రూప్ సౌజన్యంతో చల్లటి తాగునీటిని సమకూర్చారు. ఫోరం ప్రతినిధులను, వాకర్స్ గ్రూప్ బాధ్యులను అదనపు కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, సీనియర్ సిటిజన్స్ ఫోరం, వాకర్స్ గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## గోవు ను జాతీయ జంతువు గా ప్రకటించాలని కోరుతూ తహసీల్ కార్యాలయంలో వినతి

**మల్లాపూర్ ఏప్రిల్27(జనంసాక్షి):** మండల కేంద్రాల్లో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ మల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సాధుసంతుల పిలుపుమేరకు. గోసంతతిని కాపాడాలని అందుగ్గాను గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఈ ఉద్యమం చేపట్టడం జరిగిందని అందుబాటు గో ఆరాధనా దినోత్సవం సందర్భంగా ఈరోజు దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రికి కలెక్టర్లకు, మండలం తాసిల్దారులకు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులు ఆరాధ్య దైవంగా పూజించే అయినటువంటి గోవును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

## దోస్త్ పోస్టర్ రిలీజ్ చేసిన ప్రిన్సిపల్ విజయలక్ష్మి

**గంభీరావుపేట ఏప్రిల్ 27(జనంసాక్షి);** ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలో 2026-27 అడ్మిషన్ల గురించి పోస్టర్ ను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యాపకులు మరియు విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. అంతేకాకుండా కళాశాలలో




చదివి వివిధ రంగాల్లో స్థిరపడి మరియు ఉన్నత విద్య అవకాశాలు పొందిన వారివి కూడా పోస్టర్ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2026-27 దోస్త్ ప్రక్రియ ప్రారంభమైందని అన్ని వసతులున్న తమ కళాశాలకు మొదటి ప్రయారిటీని ఇచ్చి కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని కోరారు. తమ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ప్రోగ్రామ్స్ , టీఎస్ కే, ద్వారా జాబ్ మేళాలు, కార్యక్రమాలు, అన్నీ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి కోచింగ్, అన్ని డిపార్ట్మెంట్ల అందించే సర్టిఫికెట్ కోర్సెస్, అదునాథమైన ల్యాబ్స్, లైబ్రరీ, అజీమ్ ప్రేమ్జీ వంటి సంస్థల ద్వారా విద్యార్థులకు స్కాలర్షిప్, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా పలు కోర్సులు అంతేకాకుండా అత్యున్నత అర్హతలు ఉన్న అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జాబ్ మేళాలు నిర్వహించి కనీసం 30 నుండి 50 మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు సెలెక్ట్ అవుతున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రతి గ్రూప్ నుండి మొదటి మరియు రెండో ర్యాంకు సాధించిన విద్యార్థులకు క్యాష్ ప్రైస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు, డాక్టర్ జె శ్రవణ్ కుమార్, పాక ధర్మపురి, డాక్టర్ అడివిష్ణు, వి. వాణి, డాక్టర్ కె వి బిక్షమయ్య ,శ్రీనివాస్, సుచరణ్, మహేష్ భార్గవి దీపిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గజల్ కవి బూర దేవానందం కు ఘన సత్కారం

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 27 (జనంసాక్షి)** సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో ఆదివారం సాయంత్రం జరిగిన విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి 5వ,




వార్షికోత్సవ వేడుకల సందర్భంగా సిరిసిల్ల కు చెందిన గజల్ కవి బూర దేవానందమును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా “విశ్వ పుత్రిక” గజల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు చైర్మన్ డాక్టర్ విజయలక్ష్మి పండిట్, డాక్టర్ బిక్కి కృష్ణ లు మాట్లాడుతూ సినారె ఒరవడిలో గజల్స్ రాస్తూ పదుగురితో ప్రశంసలు పొందుతున్న సిరిసిల్ల గజల్ కవి బూర దేవానందంను ఆహ్వానించి సామాజిక గజల్స్ రాస్తున్నందుకు మెమొంటో శాలువా, ప్రశంసాపత్రంతో ఘన సత్కారం చేస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో గజల్ కవులు, గజల్ గాయకులు, రచయితలు పాల్గొన్నారు. బూర దేవానందంను రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం, మానేరు రచయితల సంఘం, సిరిసిల్ల సాహితీ సమితి , కవులు రచయితలు అభినందించారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి అన్నదానానికి రూ. 50 వేల విరాళం అందజేసిన ఉదయ్ నందన్ రెడ్డి

**వీణవంక ఏప్రిల్ 27 (జనంసాక్షి)** వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించినా శ్రీ సీతా రామాంజనేయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కోసం మల్లారెడ్డిపల్లి సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, గ్రామస్తులందరూ కలిసి వీణవంక ముద్దుబిడ్డ. యఫ్ టీవీ అధినేత సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి, దృష్టికి తీసుకువెళ్లాగా మీ వంతు సహాయంగా మా గ్రామంలో నూతనంగా నిర్మించే శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం మహోత్సవంలో మహా అన్నదానం కార్యక్రమానికి 50వేల రూపాయలు విరాళంగా అందించాలని కోరగా తక్షణమే స్పందించి తన అనుచరుల చేత 50000/- రూపాయలను శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి అందజేసినపాడి ఉదయ్ నందన్ రెడ్డి. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, వార్డ్ మెంబర్ కర్రె నాని యాదవ్, దూలం ఆంజనేయులు, దూలం కిరణ్, మహేందర్ రెడ్డి, పల్లెర్ల కిరణ్, ముద్దసాని సమ్మయ్య, బిక్షపతి, కర్రె వెంకటనర్సయ్య, దేవేందర్ రెడ్డి, మడ్డి గోపి, నిమ్మల సదయ్య, మంతెన శ్రీధర్, తాళ్ల పెల్లి కుమారస్వామి, సముద్రాల బిక్షపతి, దాసారపు వంశీకృష్ణ, మల్లారెడ్డిపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**మల్లారెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించినశ్రీ సీతారామాంజనేయ విగ్రహ ప్రతిష్టాపనకు భారీ విరాళాన్ని అందించినయఫ్ టీవీ అధినేతపాడి ఉదయ్ నందన్ రెడ్డి.**





## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### జెండా ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

**పెద్దపల్లి,ఏప్రిల్ 26(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం భారత్ రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గల పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఈ రోజు కేవలం క్యాలెండర్‌లోని ఒక తేదీ మాత్రమే కాదు, కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, వారి పోరాటాలు మరియు త్యాగాల ఫలితంగా ఏర్పడిన చారిత్రాత్మక రోజు” అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక మంది అమరవీరుల త్యాగాలు కీలక పాత్ర పోషించాయని ఆయన గుర్తుచేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పిలుపు మేరకు వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి ‘జై తెలంగాణ’ అంటూ గర్జించిన సందర్భాలను ఆయన స్మరించుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచిందని తెలిపారు.ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ, తెలంగాణ ప్రజలందరికీ 26వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, నాయకులు పెంచాల శ్రీదర్, పూదరి చంద్రశేఖర్, రామగిరి చంద్రమౌళి, బెక్కం ప్రశాంత్ ,కాశీపాక వాసు, ఫహీం, దాసరి శ్రీనివాస్, పల్లె మధు, ముఖీం , రఫియొద్దిన్, జుబేర్, స్వామి వివేక్ పటేల్, జక్కుల శ్రీకాంత్, ఆతిక్, నాగులమల్యాల శ్రవణ్, నుగిళ్ళ వీరేశం, మనోజ్, అజార్, ముభాషీర్, మునీర్ , నిరంజన్తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 30న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

### - జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె.శ్రీధర్

**పెద్దపల్లి,ఏప్రిల్ 27(జనంసాక్షి) :**



ఏప్రిల్ 30న గురువారం రోజున ఉదయం 11 గంటలకు జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి, నంది మేడారం సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (పీడియాట్రీషియన్ జిల్లా ఆస్పత్రి పెద్దపల్లి నందు, సామాజిక ఆసుపత్రి నంది మేడారం) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఏప్రిల్ 30న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు.ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999,9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### తుర్కల మద్దికుంట లో ఘనంగా (బి ఆర్ ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి,ఏప్రిల్ 27(జనంసాక్షి) :**



పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామంలో సోమవారం(బి ఆర్ ఎస్) పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.నాయకులు,కార్యకర్తలు కలిసి పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, యూత్ ప్రెసిడెంట్ యూసఫ్ అన్సార్, వార్డు సభ్యులు సళ్ళుబాయ్ ,మాజీ ఎంపీటీసీ రాము,సీనియర్ నాయకులు ఐలయ్య, , నరేష్, అక్కపెల్లి స్వామి,హరిప్రసాద్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడేషన్ ఇవ్వాలి

### - తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్



పెద్దపల్లి,ఏప్రిల్ 27(జనంసాక్షి) : ఎద్దపల్లి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్ లు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడేషన్ లు అందించాలని, మండలాల్లో ఉన్న జర్నలిస్టులకు ఎస్ ఎస్ సి అర్హతతో లేదా సీనియార్టీతో అక్రిడేషన్ అందించాలని అన్నారు.చిన్న పత్రికలకు పబ్లికేషన్స్ సెంటర్లలో మాత్రమే కాకుండా ఎంప్యానల్ ఉన్న చిన్నపత్రికలకు జిల్లా స్థాయిలో జీవో ప్రకారం రెండు కార్డులు అందించాలన్నారు. మండలాల్లో ఎలాంటి వెరిఫికేషన్ లేకుండా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ ఫణి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు మారం తిరుపతి రెడ్డి, బోయిని వినోద్, సహాయ కార్యదర్శి షాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు పిట్టల పరమేష్, జి సాగర్, నూక రామదాసు, గోపికృష్ణ, సుమన్, సంతోష్, రవి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కాంగ్రెస్ పార్టీ అండ

గత వర్షాకాలంలో 8 కోట్ల 71 లక్షలు వచ్చాయని తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు. సన్న వడ్లకు బోనస్ అందిస్తున్న ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కటింగ్ పేరుతో నిలువు దోపిడి చేశారని, 10 కిలోల నుండి 15 కిలోల వరకు కట్ చేసిన సందర్భాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అలాంటివి ఏవి లేకుండా నేడు ఐదు పసళ్ళు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేశామని తెలిపారు. రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి ధాన్యానికి 15% మ్యాచర్ వచ్చేలా చూడాలని కోరారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ, సింగల్ విండో తదితర అధికారులు అందుబాటులో ఉన్నారని రైతులు ఎవరు ధైర్యపడవద్దని, రైతులకు వడగళ్ల వానలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని సంచులు కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతుల వివిధ రకాల ధాన్యానికి సంబంధిత రేట్లను సూచించే పట్టికలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు పండించిన ప్రతి దాన్యపు గింజ కొనుగోలు చేస్తామని ఆ బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, ఆయా గ్రామాల సర్పంచ్లు, నామని రాజి రెడ్డి, గుడికందుల భాగ్యలక్ష్మి, కొత్తూరి స్వరూప రవీందర్, వీరగొని రమేష్ గౌడ్, జూపల్లి తిరుమలరావు, దీకొండ భూమేష్, శ్రీరంగారావు, చిన్నయ్య, మాజీ సర్పంచ్ బండారి రమేష్, కొనుగోలు కేంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు జానీ, పడాల అజయ్ గౌడ్, పన్నాల రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్ నాయక్ దామోదర్ రావు,సంఘ సీఈవో నబియోద్దీన్, మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - ఎఫ్ఏక్యూ ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం స్వీకరించాలి

### - తూకం, తేమ కొలతలు సక్రమంగా నిర్వహించి వెంటనే రశీదులు ఇవ్వాలి

### - మండలంలోని సుగ్లాంపల్లి పి,ఎ,సిఎస్ కేంద్రాన్ని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ

సుల్తానాబాద్,ఏప్రిల్ 27(జనంసాక్షి) :
రైతుల నుండి ధాన్యం కొనుగోలు పారదర్శకంగా, వేగవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అధికారులకు సూచించారు.సోమవారం సుల్తానాబాద్ మండలంలోని సుగ్లంపల్లి పిపిసి ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం, సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రైతులు తీసుకువచ్చే ధాన్యం తప్పనిసరిగా ఎఫ్ఏక్యూ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని తెలిపారు. కేంద్రాల్లో తూకం, తేమ శాతం కొలతలు సక్రమంగా నిర్వహించాలని, ఎలాంటి ఆలస్యం లేకుండా రైతులకు రశీదులు ఇవ్వాలని ఆదేశించారు., ధాన్యం మిల్లులకు పంపించే ప్రక్రియలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఓపీఎంఎస్ ,లో వివరాలు సకాలంలో నమోదు చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని పిపిసి ఇంచార్జ్‌లకు తెలిపారు.ఈ సందర్శనలో డి.ఎం.శ్రీకాంత్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు లోను కావొద్దు. ఎస్సై వేణుగోపాల్

సుల్తానాబాద్,ఏప్రిల్ 27(జనంసాక్షి) :
యువత మత్తు పదార్థాలకు గంజాయికి అలవాటు పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ వేణుగోపాల్ విద్యార్థులకు సూచించారు. సోమవారం ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు గంజాయి మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సమావేశాలలో ఎస్సై వేణుగోపాల్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులుగా ఆదర్శంగా నిలువాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా,ఉన్నత చదువులు చదివి మంచి స్థానంలో ఉండాలని తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు.మత్తు పదార్థాలు సేవించిన అమ్మిన చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.



